క్లుప్తంగా

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని నాగిరెడ్డిపేట కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య సూచించారు. వదల్‌పర్తి, పోచారం, మాల్తుమ్మెద, గోలిలింగాల గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, క్రమశిక్షణసంఘం సభ్యులు రాంచందర్‌రెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు విక్రాంత్‌రెడ్డి, వాసురెడ్డి, ఇమామ్, కుమార్, మురళీగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టిఫిన్ బాక్సుల పంపిణీ



నిజాంసాగర్(జుక్కల్): మాజీ మంత్రి, మాగి గాయత్రి కర్మాగారం వ్యవస్థాపకుడు సుబ్బిరామిరెడ్డి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం గాయత్రి కర్మాగారంలో ఘనంగా నిర్వహించారు. గాయత్రియాజమాన్యం, ఉద్యోగులు, కార్మికులు బర్త్‌డే కేక్ కట్ చేశారు. అనంతరం మాగి గ్రామంలోని వినాయక విగ్రహం వద్ద పూజలు చేసి విద్యార్థులకు టిఫిన్ బాక్సులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రదీప్, గాయత్రి కర్మాగరం కేన్ మేనేజర్ వెంగళ్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ పండరి తదితరులు ఉన్నారు.

సైనిక శిబిరంలో ప్రతిభ చూపిన హరితకు అభినందనలు



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బీఎస్సీ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి బి.హరిత ఈనెల 2 నుంచి 13 వరకు దేశ రాజధాని న్యూఢిల్లీ లో నిర్వహించిన జాతీయ స్థాయి సైనిక శిబిరంలో పాల్గొని కాంస్య పతకం సాధించినట్లు ఎన్‌సీసీ అధికారి లుటెనెంట్ ఎ.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరితను ప్రిన్సిపాల్ కే.విజయ్‌కుమార్, ఇంచార్జి పీడీ జి.శ్రీనివాస్, అధ్యాపకులు రాజగంభీర్‌రావుతో పాటు విద్యార్థులు అభినందించారు. హరిత మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు కంటిపరీక్షలు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): రాష్ట్రీయ బాలస్వస్థ్య కార్యక్రమంలో(ఆర్‌బీఎస్‌కే) భాగంగా మాల్తుమ్మెద హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు కంటిపరీక్షలతోపాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యులు నిక్కత్, క్రాంతి కుమార్, ఆప్తమాలజిస్ట్ ముజమెల్ విద్యార్థులకు వైద్యపరీక్షలు జరిపారు. ఆరోగ్య సమస్యలున్న విద్యార్థులకు అవసరమైన మందులను అందజేశారు. పాఠశాల హెచ్ఎం వెంకటరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రాంప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు పదకొండేళ్లుగా మోడల్‌స్కూల్‌లో విధులు నిర్వహించిన ప్రిన్సిపాల్ శ్రీలత ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా పెద్దశంకరంపేటకు వెళ్లారు. దీంతో సంగారెడ్డి జిల్లా రాంచంద్రాపురం మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన రాంప్రసాద్ బదిలీపై నాగిరెడ్డిపేట మండలానికి వచ్చారు. ఈ మేరకు గోపాల్‌పేట మోడల్‌స్కూల్‌లో మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కాగా గోపాల్‌పేట మోడల్‌స్కూల్ నుంచి ప్రిన్సిపాల్‌తో కలిసి మొత్తం 12 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోగా కేవలం ముగ్గురు మాత్రమే బదిలీపై ఇక్కడకు వచ్చారు.



బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం వద్ద..



గాంధారి తహసీల్‌లో.. తహసీల్దార్ సతీష్‌రెడ్డి



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో.. డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్



నాగిరెడ్డిపేటలో..



తాడ్వాయిలో.. తహసీల్దార్ రహీముద్దీన్



కామారెడ్డి మున్సిపల్‌లో.. చైర్‌పర్సన్ ఇందుప్రియ



భిక్కనూరులో.. మండల ప్రత్యేకాధికారి రజిత



సౌత్‌క్యాంపస్‌లో..



ఆర్గొండ పంచాయతీ కార్యాలయం ఎదుట..



మహమ్మద్ నగర్‌లో..తహసీల్దార్ సవాయిసింగ్

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశించడంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులతో కలిసి స్థానిక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య భారతదేశంలో సంస్థానాల విలీనం, ఆపరేషన్ పోలో అనంతరం సెప్టెంబర్ 17న హైద్రాబాద్ సంస్థానం విలీనం, తెలంగాణ సాయుధ పోరాటం గురించి వక్తలు వివరించారు. కాంగ్రెస్ నేతలు వారి పార్టీ కార్యాలయాల్లో జెండాలు ఆవిష్కరించారు. అలాగే బీజేపీ నేతలు విమోచన దినోత్సవంగా పేర్కొంటూ.. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. – సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడ తహసీల్‌లో జెండా ఆవిష్కరణకు హాజరైన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్



రామారెడ్డి జీపీలో..



కామారెడ్డి ఆర్ట్స్ కళాశాలలో..



పిట్లంలో.. తహసీల్దార్ వేణుగోపాల్



టీఎన్‌జీవోల ఆధ్వర్యంలో..



దోమకొండ ఎంపీడీవో కార్యాలయంలో..



బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో .. సీఐ నరేశ్



ఎల్లారెడ్డిలో ..తహసీల్దార్ మహేందర్‌కుమార్



హన్మాజీపేట్ గ్రామ పంచాయతీలో ..



కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో..



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



మద్నూర్ తహసీల్‌లో..



లింగంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



సదాశివనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



గోపాల్‌పేటలో జాతీయజెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు



భిక్కనూరులో..



పాల్వంచ మండల కేంద్రంలో ..



బీబీపేటలో ..



ఆర్యసమాజ్‌లో..



మద్నూర్ బీజేపీ కార్యాలయంలో ..



లింగంపేటలో..



సరంపల్లిలో ..



దోమకొండ: పండ్లను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

కార్యకర్తల కుటుంబాలకు బీఆర్‌ఎస్ అండ

- మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



చెక్కును అందజేస్తున్న గంప గోవర్ధన్

కామారెడ్డి రూరల్: బీఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డిలోని తన నివాసంలో నర్సన్నపల్లి గ్రామానికి చెందిన మంగళి కిషన్ ప్రమాదవశాత్తు మృతిచెందగా రూ.2 లక్షల పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా చెక్కును అందజేసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ సర్పంచ్ ద్యాప హన్మాండ్లు, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు చిదుర రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చందన వెంకట రాజయ్య, నాయకులు పాల్గొన్నారు. అలాగే కామారెడ్డి పట్టణంలోని 43వ వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు యాద నర్సయ్య మృతి చెందగా ఆయన కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకటి, మాజీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు



రాజిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. సంతాయిపేట్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్నసంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మాకు చెప్పినట్లయితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జక్కుల రాజిరెడ్డిని సన్మానించారు. నాయకులు షౌకత్‌అలీ, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, అఖిల్‌రావు, రాజు, సంజీవులు, మురళి, సాయవ్వ పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

బీర్కూర్‌లో విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న విశ్వకర్మ సంఘం సభ్యులు

జనగామలో ..

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో మంగళవారం విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. విశ్వకర్మ భగవానుడి చిత్రపటం ఏర్పాటు చేసి పూజలు జరిపించారు. విశ్వకర్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘం సభ్యులు కోరారు. పలు గ్రామాల్లో సంఘ ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. అలాగే అన్నదానాలు ఏర్పాటు చేశారు.

రాజంపేటలో ..

మద్నూర్‌లో..

గోపాల్‌పేటలో..

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్ట వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సుజాత మంగళవారం పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్లు తదితరులున్నారు.

సాయుధ పోరాట వారోత్సవ సభ

భిక్కనూరు: జంగంపల్లిలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొత్త నర్సింలు, ఎరుపు రంగు పైలాన్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బాంచన్ దొర అని కాళ్లు మొక్కిన ప్రజలతో బందూకులను పట్టించి ఘన చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు. నేతలు నర్సింలు, సత్యనారాయణ, నర్సవ్వలు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ.. విద్యార్థినికి సన్మానం

భిక్కనూరు: కరాటేలో రాణిస్తూ జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న జంగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కావేరిని మంగళవారం సన్మానించారు. కావేరి కరాటేలో ప్రతిభ చూపుతూ జంగంపల్లి పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలిపిందని పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్ కొనియాడారు.

తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

రామారెడ్డిలో..

రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. సోనియా గాంధీ ఆశీస్సుల కోసమే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు. – సాక్షి నెట్‌వర్క్

భిక్కనూరులో..

మాచారెడ్డిలో..

కొండాపూర్‌లో..

బాన్సువాడలో..

రుణాలు మాఫీ అయిన వారికి కొత్త రుణాలు

గాంధారి(ఎల్లారెడ్డి): పంటరుణాలు మాఫీ అయిన వారందరికీ కొత్తగా రుణాలు మంజూరు చేశామని విండో చైర్మన్, డీసీసీబీ, ఐడీఐఎం డైరెక్టర్ సాయికుమార్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవము సందర్భంగా మంగళవారం కార్యాలయం వద్ద చైర్మన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విడతల వారీగా రుణాలు ఇస్తున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ ఉద్దల్‌సింగ్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

సాక్షి, కామారెడ్డి: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన టి.స్వర్ణలత, వి.రామకృష్ణను ప్రజాపాలన వేడుకల్లో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేశ్‌రెడ్డి సన్మానించారు.